క్లుప్తంగా

నేడు గేమేనాయక్‌తండాలో గడప గడపకూ..

తనకల్లు: గేమేనాయక్‌తండా పంచాయతీలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.30కు జీఎన్ తండాలో ప్రారంభమవుతుందన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

బత్తలపల్లి: స్థానిక భవిత కేంద్రంలో బుధవారం లూయిస్ బ్రెయిలీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ చాముండేశ్వరి మాట్లాడుతూ అంధుల కోసం లూయిస్ బ్రెయిలీ లిపిని కనుగొన్నారన్నారు. అనంతరం పిల్లలు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐఈఆర్పీలు ఖాదిరెడ్డి, ప్రసాద్ తదితరులున్నారు.

డిజిటల్ అసిస్టెంట్‌పై ఫిర్యాదు

ఎన్పీకుంట: మండల పరిధిలోని వెలిచలమల గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించే గంగయ్యపై తాటిమాను గుంత, జోగివారిపల్లి గ్రామానికి చెందిన పద్మావతి, వెంకటమ్మలు స్థానిక నాయకుడు ఈశ్వర్ నాయక్‌తో కలిసి బుధవారం ఎంపీడీఓ ఆదినారాయణకు ఫిర్యాదు చేశారు. సామాజిక పింఛన్ల మంజూరులో డిజిటల్ అసిస్టెంట్ అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. తాము అర్హులమైనప్పటికీ మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఎంపీడీఓ సంబంధిత డిజిటల్ అసిస్టెంట్‌పై విచారణ చేపట్టాలని ఈఓఆర్డీని ఆదేశించారు.

ఆర్థిక సాయం అందజేత

కదిరి అర్బన్: తమిళనాడులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన శ్రీరాములు నాయక్ మృతదేహాన్ని బుధవారం చవిటితండాలో ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి సందర్శించారు. మృతుని కుటుంబానికి రూ. 25 వేల ఆర్థికసాయం అందజేశారు. వైఎస్సార్ బీమా కింద తక్షణ సాయంగా రూ. 10 వేలు అందజేశారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందించడంతో పాటు మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించేవరకూ ఎమ్మెల్యే పర్యవేక్షిస్తూ వచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్‌నాయక్, నాయకులు క్రిష్టానాయక్, మధుసూదన్‌రెడ్డి, నారాయణ నాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

టీచర్లకు సన్మానం

కదిరి అర్బన్: సంఘ సంస్కర్త సావిత్రిబాయ్ పూలే జయంతిని పురస్కరించుకుని కదిరి డివిజన్ పరిధిలోని 10 మండలాలకు చెందిన 23 మంది ఉపాధ్యాయులను బుధవారం స్థానిక ఎన్‌జీఓ హోంలో సన్మానించారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయ్ పూలే ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓలు చెన్నక్రిష్ణ, జాన్‌రెడ్డెప్ప, లలితమ్మ, ఏపీఎన్‌జీఓ వేణుగోపాల్‌రెడ్డి, రమేష్, తాహిర్‌వలి, శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, మైనోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రమణకు ఘన సన్మానం



పొరకల రమణను సన్మానిస్తున్న దృశ్యం

నల్లమాడ: శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ అధ్యక్షునిగా నియమితులైన పొరకల రమణను బుధవారం మండలంలోని సర్పంచులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ రమణను బీసీ సెల్ అధ్యక్షునిగా నియమించి వైఎస్సార్‌సీపీలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. తన ఎంపికకు కృషి చేసిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, సహకరించిన నాయకులు, కార్యకర్తలకు రమణ కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ఎంపీపీ సూర్యనారాయణ,నాయకులు దుద్దుకుంట వెంకటరెడ్డి, కుళ్లాయనాయక్, సర్పంచు బొజ్జేనాయక్, చంద్రహాసరెడ్డి, మంజేనాయక్, మూర్తి, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

మాది లంచానికి తావు లేని ప్రభుత్వం

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి
- ఘనంగా వైఎస్సార్ పింఛన్ల కానుక వారోత్సవాలు



గృహ మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

అమడగూరు: తమ ప్రభుత్వంలో లంచానికి తావు లేదని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అమడగూరులోని చౌడేశ్వరీ కల్యాణమండపంలో వైఎస్సార్ పింఛన్ల కానుక వారోత్సవాలు, జగనన్న హౌసింగ్ ఉత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా పింఛన్ మొత్తాన్ని పెంచుతూ ప్రభుత్వం మరో హామీ నిలబెట్టుకుందన్నారు. మండల వ్యాప్తంగా కొత్తగా దరఖాస్తు చేసుకున్న 195 మందికి పింఛన్లను మంజూరు చేసినట్లు తెలిపారు. మొదటి విడతలో భాగంగా అమడగూరు మండలానికి 1,300 ఇళ్లను మంజూరు చేశామని, రెండో విడతలో 2,500 మందికి ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. లబ్ధిదారులను గుర్తించాలని అధికారులకు ఆదేశాలిచ్చినట్లు పేర్కొన్నారు.కుల, మత, వర్గ, పార్టీ, భేదాల్లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సీఎం ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే అని కొనియాడారు. ప్రజలందరి సహకారం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి, మీ బిడ్డ దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మీద ఉండాలని కోరారు. అనంతరం కొత్తగా మంజూరైన పింఛన్ లబ్ధిదారులకు, ఇళ్ల మంజూరైన వారికి పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, పార్టీ కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, శివశంకర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ శేషూరెడ్డి, టౌన్ కన్వీనర్ సుధాకర్‌రాజు, రాష్ట్ర బత్రాజుల సంఘం డైరెక్టర్ మధుసూదన్‌రాజు, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ నక్కలచిన్నప్ప, సర్పంచ్ షబ్బీర్, ఎంపీటీసీ పెద్దప్పయ్య, డిప్యూటీ తహసీల్దార్ రెడ్డిశేఖర్, ఎంపీడీఓ నసీమా, జిల్లా కమిటీ నాయకులు జయప్ప, నాగరాజు, ఉత్తప్ప, దొడ్డెప్ప, తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న ఒక్కరినీ తొలగించం..

ఓడీ చెరువు: ప్రతి అవ్వా తాత ముఖాల్లో చిరునవ్వు కనిపిస్తోందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం కొత్తగా పెన్షన్ మంజూరైన లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దుద్దుకుంట హాజరై లబ్ధిదారులకు పింఛను అందచేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ఏ ఒక్క లబ్ధిదారుని పింఛను తొలగించే ప్రసక్తే లేదన్నారు. టీడీపీ నాయకుల మాటలు నమ్మొద్దన్నారు. ప్రచార ఆర్భాటంతో టీడీపీ అధినేత చంద్రబాబు ఎంతో మంది మహిళల మృతికి కారకులయ్యారని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పోలప్ప, తహసీల్దార్ శ్రీధర్, ఎంపీపీ ఫర్వీన్‌బాను, జెడ్పీటీసీ కుర్లి దామోదర్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్లక్రిష్టారెడ్డి, అగ్రీ అడ్వైజరీ బోర్డు జిల్లా చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మండల చైర్మన్ లక్ష్మిరెడ్డి, మార్కెట్ యార్డ్ చెర్మన్ శ్రీనివాసరెడ్డి, సహకారసంఘం అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మలక అశ్వర్థరెడ్డి, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షామీర్‌బాషా, తదితరులున్నారు.

గడప గడపకూ సంక్షేమ పథకాలు



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే

నల్లమాడ: గడపగడపకూ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం నల్లమాడ మండలం అప్పయ్యగారిపల్లి,పెమనకుంటపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. మూడున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా అందిన లబ్ధిని తెలియచేశారు. ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామచంద్రారెడ్డి,ఎంపీపీ సునితాబాయి, మాజీ సర్పంచు కమలమంజునాథ రెడ్డి, ఆదినారాయణరెడ్డి, గోవిందరెడ్డి, నరసింహులు, రెడ్డెప్పరెడ్డి, జయరాంరెడ్డి, కుళ్లాయనాయక్ తదితరులు పాల్గొన్నారు.

పేదల మోముల్లో చిరునవ్వే లక్ష్యం



లబ్ధిదారుకు నూతన పింఛను మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

- ఎమ్మెల్యే సిద్దారెడ్డి

తలుపుల: పేదల మోముల్లో చిరునవ్వే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి అన్నారు. స్థానిక వైకేపీ కార్యాలయంలో ఎంపీపీ రఫినాయక్, ఎంపీడీఓ రామానాయక్ అధ్యక్షతన వైఎస్సార్ పింఛన్‌కానుక వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా పింఛన్‌లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో నూతన పింఛన్లు 283 మందికి మంజూరయ్యాయన్నారు. నెలా నెలా ఏకంగా సుమారు రూ. రెండు కోట్లు పింఛన్ల రూపంలో అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పింఛన్ల సంఖ్య 30 లక్షలు ఉండేదని, నేడు ఆ సంఖ్య సుమారు 62 లక్షలకు చేరిందని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా విడతల వారీగా పింఛన్ పెంచి ఇంటి ముంగిటకు చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలకు లంచం ఇవ్వనిదే పింఛన్ మంజూరు చేయని దాఖలాలు ఉండేవని విమర్శించారు. తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎవరి రెకమెండేషన్ లేకుండానే పథకాలు మంజూరు చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు పురుషోత్తంరెడ్డి, పయాజ్‌అహమ్మద్, నరసింహారెడ్డి, కుర్లి శివారెడ్డి, సర్పంచ్‌లు శ్రీరామ్ రెడ్డి, టోపీ రమణ, దివాన్‌వలి, వెంకటనారాయణ, పెద్దినాయుడు, దేవేంద్రనాయక్, రాజగోపాల్‌రెడ్డి, వెంకటపతినాయుడు పాల్గొన్నారు.

15 రోజుల్లో కాలువ పనుల పూర్తి..

నిగ్గిడి, నూతనకాల్వ వద్ద జరుగుతున్న హంద్రీనీవా కాలువ బ్రిడ్జి వద్ద మట్టి తొలగింపు పనులను ఎమ్మెల్యే సిద్దారెడ్డి పరిశీలించారు. పది, పదిహేను రోజుల్లో కాలువ పనులు పూర్తి చేసి హంద్రీనీవా కాలువలకు కృష్ణా జలాలు వదులుతామని ఆయన తెలపారు. తమ గ్రామం నుంచి దొమ్మరమ్మ కనుమ వరకు రోడ్డు వేయించాలని పల్లవాండ్లపల్లి రైతులు రాజశేఖర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంకటరమణ, గోపాల్‌రెడ్డి తదితరులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా తారురోడ్డు వేసేందుకు చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

నల్లచెరువు: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని దేవరింటిపల్లి, పాయలవాండ్ల పల్లి, కుంట్లపల్లోల్లపల్లి గ్రామాలలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాలలో భారీ గజమాలలతో ఎమ్మెల్యేకి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామాలలో ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. పలువురు గ్రామస్తులు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సర్పంచులు పంచరత్నమ్మ, శ్రీనాథ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, యూసుఫ్, రమణారెడ్డి, సమీవుల్లా, శంకర్, ఎంపీటీసీలు సుమియా, లక్ష్మీదేవి, భాస్కర్‌రెడ్డి, రమణారెడ్డి, కో-ఆప్షన్ బట్టీ హైదర్‌వలి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథనాయుడు, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మెన్ నాగభూషణం, సింగిల్ విండో అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, డైరెక్టర్లు ఆదిమూర్తి, చంద్రారెడ్డి, అగ్రీ బోర్డ్ చైర్మన్ ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

నల్లచెరువు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. అనంతరం పాఠశాలలో చదువుకుంటున్న 360 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, ఎంఈఓ తిరుపాల్‌నాయక్, సర్పంచ్ పంచరత్నమ్మ, హెచ్‌ఎం ఖాదర్‌వలి, తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్యే

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



నూతనంగా మంజూరైన పింఛన్లను అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రామగిరి: నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆధ్వర్యంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రామగిరి ఎంపీడీఓ కార్యాలయంలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులందరికీ కుల,మత పార్టీలకు అతీతంగా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో ఎన్నికల హామీలో చెప్పిన విధంగా సామాజిక పింఛన్ ను రూ. 2,750కు పెంచినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం మండలంలో నూతంగా 169 పింఛన్లు మంజూరయ్యాయన్నారు. గతంలో ఈప్రాంతానికి చెందిన వారే మంత్రులు, ఎమ్మెల్యేలుగా కొనసాగినప్పటికీ పేద ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే పేరూరు డ్యాంకు హంద్రీనీవా ద్వారా నీరందించినట్లు గుర్తు చేశారు. అలాగే నియోజకవర్గంలోని అన్నిచెరువులకు నీరందిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే రామగిరి బంగారు గనులను తెరిపిస్తామని, ఈక్రమంలో నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పిస్తామని వివరించారు. అంతేకాకుండా తోపుదుర్తి ట్రస్ట్ ద్వారా రైతులకు ఉచితంగా బోర్లను వేయిస్తున్నామని, పాలడెయిరీని ఏర్పాటుచేసి మహిళలకు ఉపాధి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఇళ్లలేని నిరుపేదలందరికీ ఇళ్లను నిర్మిస్తున్నామని, మండలంలో 4 వేలకుపైగా అర్హులకు ఇళ్లను మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ శివారెడ్డి, తహసీల్దార్ నారాయణస్వామి, ఎంపీడీఓ ఆజాద్, ఎంపీపీ కర్రెన్న, జెడ్పీటీసీ నాగార్జున, మండల కన్వీనర్ రమేష్, వైస్ ఎంపీపీ సంపత్ కుమార్, సర్పంచులు మీనుగ నాగరాజు, రాజేష్, సిద్ధన్న, నరేంద్ర, రామ్మూర్తి, ఓబిరెడ్డి, చెన్నకేశవరెడ్డితో పాటు నాయకులు నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, రామ్మోహన్, రాజశేఖర్‌రెడ్డి, రామాంజనేయులు, రామలింగారెడ్డి, బోయ నాగేంద్ర, రామాంజినమ్మ, రామక్రిష్టారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

అంచనాలకు మించి అభివృద్ధి, సంక్షేమం

కనగానపల్లి: రాప్తాడు నియోజకవర్గంలో ప్రజల అంచనాలకు మించి అభివృద్ధి, సంక్షేమం అందిస్తున్నామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు.

చెన్నేకొత్తపల్లి మండలంలోని న్యామద్దెలలో బుధవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు. నియోజక వర్గంలోని 32 వేల మందికి పింఛన్ల అందిస్తుండటంతో పాటు 27 వేల మంది కొత్తగా ఇళ్లు మంజూరు చేయించామన్నారు. అన్ని గ్రామాల్లో ప్రజలు ప్రభుత్వంపై సంతృప్తికరంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమానికి ముందు న్యామద్దెల, ముష్టికోవెల గ్రామాల్లో కొత్తగా మంజూరైన సామాజిక పింఛన్లను ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చేతుల మీదుగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్బలక్ష్మి, ఎంపీడీఓ అశోక్, ఎంపీపీ మజ్జిగ అంజలి, జెడ్పీటీసీ సభ్యుడు మెట్టు గోవిందురెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జీ. నర్సిరెడ్డి, స్థానిక నాయకులు రామక్రిష్టారెడ్డి, హరినాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దొంగ సంతకాలతో భూముల ఆక్రమణ

- టీడీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలి
- గిరిజన సంఘం నాయకుల ఆందోళన

తనకల్లు: గిరిజనుల భూములను దొంగ సంతకాలతో ఆక్రమించుకున్న టీడీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. భూములను తిరిగి ఇప్పించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం వారు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకుడు చంద్రశేఖర్‌నాయక్ మాట్లాడుతూ సీజీ ప్రాజెక్టు సమీపంలోని 1175, 1776,1179, 1180 సర్వే నెంబర్లలో 1988లో ఎనిమిది మందికి పట్టాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అయితే టీడీపీ నాయకుడు ఉంగరాల వెంకటనారాయణ, మరికొంత మంది కలిసి గిరిజనులకు తెలియకుండా ఫోర్జరీ సంతకాలతో తనకల్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వాపోయారు. ఆక్రమణకు పాల్పడిన టీడీపీ నాయకులపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసులు కానీ, రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. భూములు గిరిజనులకు దక్కేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో కలెక్టరేట్ ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఆ ఇద్దరు అధికారులను పంపించేద్దాం

- సర్వసభ్య సమావేశంలో తీర్మానం



మాట్లాడుతున్న ఎంపీపీ గుర్రం వనజ

బత్తలపల్లి: ప్రభుత్వం ఓ వైపు విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుంటే, మండలంలో మాత్రం విద్యాశాఖాధికారి చాముండేశ్వరి, బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నాగరత్నమ్మలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిద్దరినీ బదిలీ చేసేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకునేలా సిఫార్సు చేస్తూ తీర్మానించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ గుర్రం వనజ అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యురాలు కోటి సుధ మాట్లాడుతూ ఎమ్మెల్యే హెచ్చరించినా అధికారులు పద్ధతి మార్చుకోలేదని మండిపడ్డారు. అనంతరం పలువురు సభ్యులు సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా, పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. ఎంపీడీఓ సాయి మనోహర్, వైస్ ఎంపీపీలు గజ్జెల వెంగళరెడ్డి, సాకే పార్వతి తదితరులున్నారు.

ఆనందంలో అవ్వాతాతలు

బత్తలపల్లి: సీఎం వైఎస్ జగన్ పింఛన్ సొమ్ము పెంచడంతో అవ్వాతాతలు ఆనందంలో ఉన్నారని బత్తలపల్లి ఎంపీపీ గుర్రం వనజ, జెడ్పీటీసీ కోటి సుధ అన్నారు. కొత్త పింఛన్లను బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంపిణీ చేశారు. టీడీపీ ప్రభుత్వంలో కేవలం ఆ పార్టీ సానుభూతిపరులు 5,756 మందికి ఫింఛన్లు ఇస్తుండగా, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పార్టీలు, మతాలకు అతీతంగా 6,298 మందికి ఫించన్లు అందజేస్తున్నామన్నారు. ఈ నెలలో కొత్తగా మండల వ్యాప్తంగా 243 మందికి పింఛన్ మంజూరైందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, సర్పంచు అక్కిం కాశమ్మ, ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్‌కుమార్, తదితరులున్నారు.

నేడు పింఛన్ల పండుగ

పుట్టపర్తి అర్బన్: ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పుట్టపర్తి రూరల్, పుట్టపర్తి అర్బన్, బుక్కపట్నం, కొత్తచెరువు మండలాల్లో పింఛన్ల పండుగ కార్యక్రమం నిర్వహించనున్నారు. గురువారం ఉదయం 8 గంటలకు పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో, ఉదయం 9 గంటలకు కొత్తచెరువు మండలంలోని కొత్త చెరువు మార్కెట్ యార్డులో, 10 గంటలకు బుక్కపట్నం మండలం ఎంపీడీఓ కార్యాలయంలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉంటుంది. దీంతో పాటు హౌసింగ్ లబ్ధిదారులకు సిమెంటు పంపిణీ కార్యక్రమం ఉంటుంది. ఉదయం 11 గంటలకు పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని లబ్ధిదారులకు నూతన పింఛన్లు అందజేసే కార్యక్రమం స్థానిక స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించనున్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



టీడీపీ కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రామగిరి: మండలంలోని పెద్దకొండాపురం పంచాయతీ రెడ్డివారిపల్లికి చెందిన టీడీపీ కార్యకర్తలు బుధవారం తెలుగు దేశం పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఆ గ్రామానికి చెందిన లక్ష్మన్న, పోతన్న, గంగాధర్, ముత్యాలు, పరిమళకు చెందిన ఐదు కుటుంబాలు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ క్రమంలో వారందరినీ ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్నేళ్లుగా టీడీపీలో కొనసాగుతున్నప్పటికీ పరిటాల కుటుంబ సభ్యులు పట్టించుకోలేదన్నారు. బడుగు, బలహీనవర్గాలను విస్మరించారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. ఎంపీపీ కర్రెన్న, జెడ్పీటీసీ నాగార్జున, మండల కన్వీనర్ రమేష్‌లతో పాటు ఎంపీటీసీ వెంకటరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

నల్లమాడ: నల్లమాడ మండల మాజీ జెడ్పీటీసీ డి.నారాయణనాయక్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన కోడలు ఎంపీపీ సునితాబాయి, కుటుంబ సభ్యులు పలు పాఠశాలల్లో విద్యార్థులకు నోటుపుస్తకాలు, అట్టలు, పెన్నులు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సునితాబాయి మాట్లాడుతూ ఎంపీపీ, జెడ్పీటీసీగా నారాయణనాయక్ మండల ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రసూల్, కుటుంబ సభ్యులు అంజినాయక్, శంకర్‌నాయక్, వైస్ ఎంపీపీ సూర్యనారాయణ, నాయకులు కమలాకర్ నాయుడు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నూతన పింఛన్ల పంపిణీ

తాడిమర్రి: స్థానిక సచివాలయంలో బుధవారం నూతనంగా మంజూరైన వైఎస్సార్ పింఛన్ కానుక మొత్తాన్ని పంపిణీ చేశారు. సర్పంచ్ బండారు బాలమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బీసాని లింగమ్మ, ఉప సర్పంచ్ తాడిమర్రి రమణారెడ్డిలు లబ్ధిదారులకు పింఛన మొత్తాన్ని పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి రిజ్వానాబేగం మాట్లాడుతూ తాడిమర్రిలో నూతనంగా 17 పింఛన్లు, పంచాయతీ మజరా గ్రామాలు శివంపల్లి, మోదుగులకుంట, బంగారంపేట, మద్దులచెరువు, మేడిమాకుల పల్లి గ్రామాల్లో 23 మందికి నూతనంగా పింఛన్లు మంజూరు అయినట్లు తెలిపారు. కార్యదర్శి ప్రమీల, కోఆప్షన్ సభ్యులు బాబాఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ డైరీల ఆవిష్కరణ

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ఎమ్మార్సీలో బుధవారం ఏపీటీఎఫ్ క్యాలెండర్లు, డైరీలను ఎంఈఓ సుధాకర్‌నాయక్, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సానే రవీంద్రరెడ్డి, శ్రీనివాసులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు జగదీష్, వాసుకుమార్, నాగప్ప, శంకర్, అమానుల్లా, బషీర్ అహమ్మద్, రామకృష్ణ, అంజినాయక్, గోపి, ఖాజా, చెన్నుడు, ఓబిలేసు, శ్రీనివాసరెడ్డి, వెంకటరమణ, షణ్ముఖ, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కనగానపల్లి: ఎంఈఓ కార్యాలయంలో బుధవారం ఏపీటీఎఫ్- 1938 ఉపాధ్యాయ సంఘం నాయకుల ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఎంఈఓ అరుణమ్మ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండలాధ్యక్షుడు రామలింగయ్య, ప్రధాన కార్యదర్శి మంజునాథశెట్టి, నాయకులు మునిరెడ్డి, రమేష్, యల్లప్ప, మహమ్మద్‌భాషా, ప్రభాకర్‌రెడ్డి, తదితరులున్నారు.

అనంత బాలోత్సవానికి రూ.20 వేల విరాళం

ధర్మవరం అర్బన్: అనంత బాలోత్సవాన్ని నిర్వహించేందుకు తమవంతు సాయంగా ధర్మవరంలోని ఆత్మీయ ట్రస్ట్ రూ.20,500 ఆర్థిక చేయూతనందించింది. పట్టణంలో బుధవారం అనంత బాలోత్సవ కమిటీ నిర్వాహకులు సావిత్రికి ట్రస్ట్ చైర్మన్ శెట్టిపి జయచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ సూర్యప్రకాష్‌రెడ్డి చెక్కును అందించారు. యూటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, మిత్రులు ఆర్థిక చేయూతను అందించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు, ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ శెట్టిపి జయచంద్రారెడ్డి కోరారు.

మద్దిలేరు వాగుకు రక్షణ గోడ ఏర్పాటు చేయాలి

కదిరి టౌన్: హిందూపురం రోడ్డులోని మద్దిలేరు వాగుకు రక్షణ గోడ ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులు బుధవారం మున్సిపల్ కమిషనర్ శ్రీవారిబాబుకు వినతి పత్రం అందజేశారు. పట్టణవాసులు భవన వ్యర్థాలను మద్దిలేరు వాగులో వేస్తున్నారని, వర్షం వచ్చినపుడు కాలువ నిండి ఎగువనున్న ప్రాంతాలను ముంచెత్తే ప్రమాదం ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నాయకులు సుబ్బిరెడ్డి, జగన్మోహన్, రామ్మోహన్, తదితరులున్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కదిరి అర్బన్: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి స్పేస్ కళాశాలలో పరివర్తన 2.0 కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సోమశేఖర్, సాదిక్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సేవే లక్ష్యం

ధర్మవరం అర్బన్: పేదలకు సేవ చేయడమే లక్ష్యమని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు వైకే శ్రీనివాసులు, కార్యదర్శి సుంకు సుకుమార్ తెలిపారు. పట్టణంలోని కొత్తపేట ఉషోదయ పాఠశాలలో బుధవారం యువర్స్ ఫౌండేషన్ 8వ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఫౌండేషన్ నూతన అధ్యక్షుడిగా వైకే శ్రీనివాసులు, కార్యదర్శిగా సుంకు సుకుమార్, ఉపాధ్యక్షులుగా షీలా నాగేంద్ర, పీఆర్‌ఓగా జయరాం, సహాయ కార్యదర్శిగా బండి నాగేంద్ర, సభ్యులుగా శ్రీనివాసులు, పవన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఇజ్తిమా ఏర్పాట్లపై సమావేశం

కదిరి అర్బన్: మార్చిలో ముస్లిం సోదరులు కదిరిలో నిర్వహించే ఇస్తేమాకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం రాత్రి స్థానిక ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డితో ముస్లిం మత పెద్దలు చర్చించారు. తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. నీటి వసతి, మైదానం, విద్యుత్ సౌకర్యం తదితర విషయాలపై చర్చించారు. మాజీ మంత్రి మహ్మద్ షాకీర్,నాయకులు పరికి సాదిక్, కౌన్సిలర్‌లు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.